తెలుగు దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం । 3 । ఫిబ్రవరి । 2025 । పేజీలు : 14



## పిచ్చికుక్కల స్వైరవిహారం

ఒకే రోజు ముగ్గురు మనుషులు,12 పశువులపై దాడికి పాల్పడ్డ పిచ్చి కుక్కలు



5 లో

### రాజకీయ వాటా సాధించుకునే వరకు

# బీసీ బిడ్డ నిద్ర పోవద్దు







హనుమకొండ ప్రతినిధి, ఫిబ్రవరి 02, మేజర్ న్యూస్ సూర్య: బీసీలకు రావాల్సిన 50 శాతం రాజకీయ వాటా సాధించుకునే వరకు బీసీ బిడ్డ నిద్ర పోవద్దని రాజ్య సభ సభ్యులు , రాష్ట్ర బీసీ జాతీయ అధ్యక్షులు ఆర్ క్రిష్ణయ్య అన్నారు. ఆది వారం హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళా శాల మైదానములో బీసీ రాజకీయ యుద్ధబేరి సభ నిర్వహించారు. వందకు పైగా బీసీ మిగతా 2లో..

- రాజ్య సభ సభ్యులు, రాష్ట్ర బిసి జాతీయ అధ్యక్షులు ఆర్ క్రిష్ణయ్య
- 2029లో మొట్ట మొదటి సారిగా తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ కు చివరి ఓసి ముఖ్యమంత్రి
- అగ్రవర్ణాలకు ధైర్యం ఉంటే బీసీ ఓట్లు వద్దని చెప్పాలి
- ప్రతి బీసీ బిడ్డ మన బీసీ ఎమ్మెల్సీ అభ్యర్థులకే ఓట్లు వేయాలి
- బీసీల సంపాదనతో రాష్ట్ర ప్రభుత్వం బతుకుతుంది
- ప్రతి చోట తెలంగాణ బీసీ బిడ్డ నిలబడాలి : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



## ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత మెగా వైద్య శిబిరం

250 మందికి ఉచిత వైద్య పరీక్షలు

1,50,000 విలువగల మందులు ఉచితంగా పంపిణీ





2 లో

## ప్రమాదకరంగా సోమన్ పల్లి వంతెన

పగుళ్లతో తేలిన ఇనుప చువ్వలు...

విరిగిన సైడ్ రేయిలింగ్

పట్టింపులేని అధికారులు

మరమత్తు పనులు చేయాలి

8 లో



# రాజకీయ వాటా సాధించుకునే వరకు బీసీ బిడ్డ నిద్ర పోవద్దు



మొదటి పేజీ తరువాయి..

బీసీ కులాలు తీన్మార్ మల్లన్న సారథ్యంలో ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథిగా ఆర్. క్రిష్ణయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, తమిళనాడుకు చెందిన రాజ్యసభ సభ్యులు విలన్, బీసీ మండల్ మనుమడు ప్రొఫెసర్ సూరజ్ మండల్, రాష్ట్ర మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎమ్మెల్సీ, బస్వారాజ్ సారయ్య, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్రిష్ణ గౌడ్, ఇస్లామి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంకేఎం జాఫర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ లో బీసీ లతో ఏర్పాటు చేసిన జన సంద్రంతో తీన్మార్ మల్లన్న ను బీసీ మిలిటంట్‌గా అభివర్ణించారు. రానున్న ఎన్నికల్లో బీసీలకు 42 శాతం ప్రకటించకపోతే బీసీలు ఏక తాటి పైకి వచ్చి రాష్ట్రాన్ని రణరంగం చేయాలని పిలుపుని చ్చారు. బీసీలందరూ కులాల పేరు చెప్పకుండ బీసీ కులంగా ముందుకు వెళ్లినప్పుడే రాజ్యాధికారంతో పాటు అన్ని వర్గాల్లో వాట సాధించుకోవచ్చునన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ బంధు పెట్టి 20 లక్షలు ఇంటికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## తెలంగాణలో రేవంత్ రెడ్డి చివరి ఓసి ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

తెలంగాణ లో రేవంత్ రెడ్డి చివరి ఓసి ముఖ్యమంత్రి అని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. 2029 లో మొట్ట మొదటి సారిగా బీసీ ముఖ్య మంత్రి కాబోతున్నారని చెప్పారు. 57 శాతం బీసీలు ఉన్నారని 90 ఏళ్లుగా ప్రభుత్వాలు చెప్పాయని బీసీల లెక్కెందో నాలుగేళ్లలో తెలుసుకుందా మన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలు రెండు కోట్ల మంది ఉన్నారని ఒక్క బిసి నెలకు 5వేలు ఖర్చు పెడితే ఏడాదికి లక్ష వేల కోట్ల ఆదాయాన్ని రాష్ట్రానికి ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో వెలుమ జనాభా లక్ష మంది లేరని వారు 13 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, ఇరువై లక్షల జనాభా లేని



రెడ్డిలు అరువై మంది ఎమ్మెల్యేలు ఉన్నారని చెప్పారు. వారు తల రాత మారుస్తున్నారని మండి పడ్డారు. బీసీల సంపాదనతో రాష్ట్ర ప్రభుత్వం బతుకుతూ గొర్రెలు, బర్రెలు ఇచ్చుకుంటూ బతుకు దెరువు చూపిస్తారా బీసీలు ఉచ్చ తాగాలని కామెంట్ చేసిన ఓ రెడ్డి పై మండి పడ్డారు. బిసిల సొమ్ముతో బతికే వారు బిసిల ఉచ్చ తాగి బతుకుతున్నారని తెలిపారు. వరంగల్ బీసీల యుద్ధ భేరి నుండి రెడ్డి, వెలుమల అధికారానికి విరాకులు తీసుకుంటున్నామన్నారు. 75 ఏళ్లుగా అగ్ర వర్ణాలు దోచుకుతినడం , బిసిలు అడగంటి పోవడం జరుగుతుందని చెప్పారు. రెడ్డిలు, వెలుమలకు అగ్ర వర్ణాలకు ధైర్యం ఉంటే మా ఓట్లు వద్దని చెప్పాలని సవాల్ చేశారు. ప్రతి బిసి బిడ్డ మన బిసి ఎమ్మెల్సీ అభ్యర్థులకే ఓట్లు వేయాలన్నారు. బీసీలు ఎక్కువ మంది ఉంటే మొదటి ప్రాధాన్యత ఓటు, రెండో ప్రాధాన్యత ఓటు, మూడోవ ప్రాధాన్యత ఓటు బీసీలకు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్లలో 27 వందలు లేని రెడ్డి ఓట్లు 20 వేల కు



పై చిలుక ఉన్న బీసీ ఓట్లు బీసీ అభ్యర్థులకు వేయాలని కోరారు. వార్డు సభ్యుల నుండి మొదలు జనరల్ ఉన్నా ప్రతి చోట తెలంగాణ బీసీ బిడ్డ నిలబడాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో బీసీ సంఘాల నేతలు , బీసీలు పాల్గొన్నారు.





## సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ సూర్య: సోమవారం (నేడు) ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వానా బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. ఈ విషయాన్నీ ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.

# ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత మెగా వైద్య శిబిరం

ఏటూరు నాగారం. ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ సూర్య : ఉచిత వైద్య శిబిరంలో 250 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి. 1,50,000 రూ .విలువగల మందులను ఉచితంగా అందించడం జరిగింది.ఏటూర్ నాగారం పోలీస్ మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం ఏటూర్ నాగారం వారి సౌజన్యంతో .న్యూ వన్ అపోలో హాస్పిటల్ ఏటూర్ నాగారం మరియు. దాత్రి ఆర్థోపెడిక్ సైక్రియాట్రి హాస్పిటల్ వరంగల్ వారి. సహకారంతో. ఉచిత ఆర్థో జనరల్ మెగా వైద్య ఉచిత శిబిరం. ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత మెగా వైద్య శిబిరం ను సంయుక్తంగా ఏటూరు నాగారం గ్రామీణ ప్రాంతంలో ఆదివారం షిరిడి సాయిబాబా దేవాలయం ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి వైద్య శిబిరం ను స్థానిక పోలీస్ అధికారులు. ఆలయ కమిటీ చైర్మన్. వైద్యాధికారులు ఆలయ సిబ్బంది వైద్య శిబిరం ను ప్రారంభించారు. పేద మధ్య తరగతి వర్గాలు ఎక్కువగా ఉన్న మారుమూల ఏజెన్సీ గ్రామీణ ప్రాంతం ఏటూర్ నాగారంలో అధునాతన వైద్యాన్ని అందుబాటులోకి గ్రామీణ ప్రజల కోసం తీసుకురావడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో కార్పొరేట్ ఆసుపత్రిలో లభించే వైద్య పరీక్షలను. అందుబాటులోకి ఉచితంగా తీసుకొచ్చి పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా







అందజేయడం జరిగింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య నిపుణులు. వైద్యాధికారులు.సిబ్బంది గ్రామీణ ప్రాంతాలకు వచ్చి సేవ చేయడం నిజం గా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. విద్య వైద్యం ఆరోగ్యం మొదలైన రంగాలలో ప్రాధాన్యమిచ్చి ఆదర్శ ఆరోగ్యవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దడం కోసం అందరం సంయుక్తంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం స్థానిక ఎస్సై తాజుద్దీన్. షిరిడి సాయిబాబా ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్. వైద్య నిపుణులు. డాక్టర్ అంబటి అజయ్ కుమార్. ఎముకలు కీళ్లు మరియు వెన్నుముక వైద్య నిపుణులు డాక్టర్ నమ్రత దేవులపల్లి నరములు మరియు మానసిక వైద్య నిపుణులు. డాక్టర్ డి రామారావు ఎంబీబీఎస్. ఎండి. బీపీ షుగర్ అస్తమా జనరల్ వైద్య నిపుణులు వైద్యశాల మేనేజర్ అనిల్ రాజు సిబ్బంది వెంకటేష్ .నికిత. రమేష్ .రాకేష్ .అంకిత. సృజన్మరియు ఆలయ కమిటీ చిందుకూరి వెంకటరావు, బచ్చు సతీష్ కుమార్, కదివేండి నర్సింహా చారి, ఎగ్గడి జగదీశ్, గౌరయ్య ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షులు అక్బర్ కు మాతృవియోగం

### పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



వర్ధన్నపేట, 02ఫిబ్రవరి(మేజర్ న్యూస్ సూర్య); కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం వర్ధన్నపేట మండల అధ్యక్షులు మహ్మద్ అక్బర్ కు మాతృవియోగం జరిగింది.వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం మండల అధ్యక్షులు మహ్మద్ అక్బర్ మాతృమూర్తి మహ్మద్ మహబూబీ (75) ఆదివారం అనారోగ్యం కారణంగా మృతి చెందారు.విషయం తెలిసిన వెంటనే వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకులు మహ్మద్ చోటు మృతురాలి స్వగృహణికి చేరుకొని భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండారి సతీష్,నాయకులు నాంపల్లి రవీందర్,గజ్జెల సదయ్య,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం,మహిళా నాయకురాలు తీగల సునీత,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర సురేందర్,సంజీవ,రషీద్,తదితరులు పాల్గొన్నారు.

## గౌడ జన హక్కుల పోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరణ



జఫర్ గడ్, ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో ఆదివారం గౌడ జన హక్కుల క్యాలెండర్ ను రాష్ట్ర కా సహాయ కార్యదర్శి పట్టపురి సదయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి పట్టాపురి సదయ్య గౌడ్ మాట్లాడుతూ తాడిచెట్టు పై నుండి పడి మరణించిన గీతా కార్మికులకు నష్ట పరిహారం ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచాలని, అదేవిధంగా గాయపడిన వారికి ఇస్తున్న రెండు లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు లక్షల పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. తాటి చెట్టు ఎక్కే ప్రతి గౌడ్ కి 18 సంవత్సరాలు నిండగా ఐడి కార్డులు ఇవ్వాలని ప్రతి జిల్లా కేంద్రం లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం పెట్టాలని తాటి చెట్టు ఎక్కే ప్రతి ఒక్కరికి సేఫ్టీమోకుల కిట్టు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జఫర్గడ్ గ్రామ అధ్యక్షులు మెరుగు నర్సింగం, నాయకులు దుద్దుల కొమురెల్లి, వడ్లకొండ సమ్మయ్య, బుడిగే రమేష్, లక్ష్మీనారాయణ మెరుగు సమ్మయ్య, మెరుగు ఎల్ల గౌడ్, పట్టపురి దాసు, కృష్ణ, బుడిగే సురేష్, మెరుగు రాజు, బాలయ్య, స్వామి, కె. కుమారస్వామి, అనిల్, దుద్దుల చంద్రమౌళి రాములు,వి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వేయి గొంతుకల సాంస్కృతిక ప్రదర్శనను

# విజయవంతం చేయాలి



### ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు బొల్లి బాబు

### మండల కేంద్రంలో పోస్టర్ల ఆవిష్కరణ

గణపురం రూరల్ ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్ సూర్య:లక్ష డప్పులు వేయి గొంతుకల సాంస్క ృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు బొల్లి బాబు విజ్ఞప్తి చేశారు. ఆదివారం గణపురంమండల కేంద్రంలో ఈనెల 7న నిర్వహించే సాంస్క ృతిక ప్రదర్శన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొల్లి బాబు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఏ బి సి డి లు సాధించే వరకుఅలుపెరుగని పోరాటం చేస్తు ఈనెల 7 వ తేదీన తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతు కలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు మాదిగ బిడ్డలు డప్పు కళాకారులు ఏ బి సి డి లు సాధించుకోవడానికి 30 సంవత్సరాల నుండి మాలలకు వ్యతిరేకంగా 58 కులాల అంతిమ పోరాటానికి ఇంటికొక డప్పు భుజాన వేసుకొని సైనికుల్లా కదలి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కట్ల శంకరయ్య ఆలూరి మొగిలి దూడపాక దుర్గయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరు ముళ్ళ ఎల్ల స్వామి అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ బిజెపి రాష్ట్ర నాయకులు మంద మహేష్ చిలువేరు ఉదయాకర్ కోయిల కార్తీక్ కుక్క ముడి కుమార్ చింతలచెర్ల ఆనందం చింతలచెర్ల పరమేష్ ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు పాల్గొన్నారు.

# సామాన్యులకు అందని ద్రాక్షగా కేంద్ర బడ్జెట్

### అంకెల గారడితో మాయ చేసి చూపించారు

### కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ జిల్లా అధ్యక్షులు దండు రమేష్



మల్హర్, ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్ సూర్య :ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ శనివారం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ దేశ ప్రజలకు అంకెల గారడితో మాయ చేసి చూపించారని,ఆశల పల్లకిలో ఊరేగించి ఉసూరుమనిపించారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ అధ్యక్షులు దండు రమేష్ విమర్శించారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ..బడ్జెట్ పెంచి చూపిస్తున్నప్పటికి లక్ష కోట్లు వడ్డీ చెల్లింపులకు చూపడం దిగజారిన దేశ ఆర్థిక పరిస్థితికి నిదర్శనంగా కనిపిస్తుందన్నారు,పేదరికం నుండి 25 కోట్ల మందిని బయటకు తీసుకువస్తే మన దేశం ఆకలి సూచికలో ప్రంపంచంలో 102వ స్థానం నుండి 107వ స్థానానికి ఎలా దిగజారిందో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పాలని తగ్గుతున్న తలసరి ఆదాయం దేనికి సంకేతమో అర్థం చేసుకోవాలన్నారు, దేశంలో 30 కోట్ల మంది యువత నిరాశ నిస్ప ృహల్లో ఉన్నారని వారి ఉపాధి కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పలేదని, దేశ వ్యాప్తంగా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కోట్లాదిమంది ప్రజలకు నేటికి కనీస సౌకర్యాలు కల్పించడంలో బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందన్నారు,పేద ప్రజల కష్టార్జితం ద్వారా సంపాదించిన దేశ సంపదను కార్పొరేటర్లకు,సంపన్నులకు కట్టబెడుతుందన్నారు,11 సంవత్సరాల బిజెపి పాలనలో పేదల సంక్షేమంపై సీతకన్ను,విద్య వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది,వేతన జీవులకు సంఘటిత,అసంఘటిత కార్మిక వర్గానికి తీవ్ర నిరాశ మిగిలిందన్నారు, బిజెపి పాలన దేశాన్ని దివాళా తీయించిన యుగమని అభివర్ణించారు. తెలంగాణ ప్రజలు బీజేపీకి ఎనిమిది మంది ఎంపీలను అందించారు, అందులో ఇద్దరు కేంద్ర మంత్రులు కూడా ఉన్నారు కానీ ఈ బడ్జెట్ లో తెలంగాణకు ఒరిగింది ఏమి లేదని విమర్శించారు, బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంతో పాటు,దేశం దివాళా తీస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

## అబాకస్ స్టేట్ లెవెల్ లో ఎంజీఎం విద్యార్థికి బహుమతి

గణపురం రూరల్ ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్ సూర్య: అబాకస్ స్టేట్ లెవెల్ లో ఎంజీఎం విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతి పొందాడు. ప్రఖ్యాత ఎన్జీవో సంస్థ విశ్వం ఎడ్యుటెక్ అబాకస్ ,వేదిక్ మాథ్స్ ఆధ్వర్యంలో అంకగణిత సమస్యలను క్యాలిక్యులేటర్, కంప్యూటర్ వంటి పరికరాలు లేకుండా అవలీలగా సాధించడానికి అబాకస్ అనే పూసల చట్రం ద్వారా విద్యార్థులకు నిత్యజీవితంలో ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారం చూపించడానికి ప్రతి ఏటా మండల, జోనల్, రాష్ట్రస్థాయిలో అబాకస్ పోటీలు నిర్వహిస్తారు. అందులో భాగంగా ఆదివారం హైదరాబాద్ కూకట్ పల్లి లోని పిఎన్ఎం హైస్కూల్ లో స్టేట్ లెవెల్ అబాకస్ సీనియర్ -2 కాంపిటీషన్లో ఎంజీఎం హైస్కూల్ విద్యార్థి మంద సాన్వి (ఐదవ తరగతి) పాల్గొని బెస్ట్ పెర్ఫార్మర్ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ , పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్,ప్రిన్సిపల్ మధుకర్ తో పాటు మిగతా ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.



# ఇసుక రీచ్ లలో అదనపు బకెట్ దందా!



**లోడింగ్ అధనం**

**గోదావరి సాక్షిగా ఇసుక దోపిడీ**

**అదనపు బకెట్కు రూ. 7,200 వసూలు**

**కాంట్రాక్టర్ల అక్రమ దందా**

**అరకొరగానే ఆన్లైన్ బుకింగ్లు**

**అయినా.. భారీగా తరలుతున్న లారీలు**

**ప్రభుత్వ ఖజానాకు పెద్ద ఎత్తున గండి**

**పట్టించుకోని టీజీఎండీసీ అధికారులు**



వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 2 సూర్యా మేజర్ న్యూస్ : గోదావరి సాక్షిగా ఇసుక దోపిడీ కొనసాగుతూనే ఉంది. కాంట్రాక్టర్ల అండదండలతో ఎలాంటి ఆన్లైన్ బుకింగ్ లేకుండానే ఇసుక తరలుతున్నది. అలాగే క్వారీల వద్ద అదనపు బకెట్ దందాకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నది. ఓవర్ లోడ్, జీరో దందాలో పోలీసులకు పట్టుబడుతున్న లారీలే ఇందుకు నిదర్శనం. లారీల్లో అదనంగా ఒక బకెట్ ఇసుక నింపితే రూ. 7,200 వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి కాంట్రాక్టర్లు ఇసుక దోపిడీ తెగబడుతున్నారు. ఆన్లైన్ బుకింగ్ లేకుండానే ఇసుకను తరలిస్తున్నారంటే క్వారీల వద్ద అవినీతి ఏ మేరకు జరుగుతుందో అవగతమవుతుంది. పోలీసులు ఇటీవల పట్టుకున్న ఇసుక లారీల్లో ఆన్లైన్ బుకింగ్ లేనివే అధికంగా ఉన్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతున్నా టీజీఎండీసీ అధికారులు నోరు మెదపడం లేదు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం చొక్కాల గోదావరిలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ లో రోజుకు రూ. లక్షల్లో జీరో, అదనపు బకెట్ దందా జోరుగా సాగుతున్నది.కాంట్రాక్టర్లు అదనపు బకెట్ ఇసుకకు రూ. 2 వేలు, లోడింగ్ చార్జి రూ. 3,500, ఆపరేటర్కు రూ.500, లేబర్కు రూ. 1,000, కాంటాకు రూ. 200 చొప్పున ఒక్కో లారీ నుంచి రూ. 7,200 వసూలు చేస్తున్నట్లు లారీ యజమానులు ఆరోపిస్తున్నారు. మరో అదనపు బకెట్కు కూడా రూ. 2 వేలు వసూలు చేస్తున్నట్లు చెపుతున్నారు. ఒక బకెట్కు 5 టన్నుల చొప్పున ప్రతి లారీలో రెండు బకెట్ల (10 టన్నులు) ఇసుక తరలిపోతున్నది. ఇలా రోజుకు 200 లారీల నుంచి సుమారు రూ. 18 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు అదనపు ఆదాయాన్ని అక్రమంగా సంపాదిస్తున్నారు. ఇందులో టీజీఎండీసీ అధికారులకు వాటాలు ముడుతున్నాయని, అందువల్లే వారు నోరు మెదపడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇసుక క్వారీకాంట్రాక్టర్లు చేస్తున్న అక్రమ దందాతో ప్రభుత్వానికి రోజుకు రూ. 16 లక్షల నుంచి 25 లక్షల వరకు ఆదాయానికి గండి పడుతున్నట్లు తెలుస్తున్నది.







## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు సూర్యప్రతినిధి ఫిబ్రవరి 2 (మేజర్ న్యూస్); నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజల సౌకర్యర్థం వారికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. ప్రజలు గమనించి ప్రజా వాణి దరఖాస్తులతో ఈ సోమవారం కార్యాలయంకురావద్దని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 2,మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని నేడు(సోమవారం )రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజల సౌకర్యార్థం వారికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. కావున ప్రజలు గమనించి ప్రజా వాణి దర ఖాస్తుల తో ఈసోమవారం కార్యాలయంకురావద్దని సూచించారు.

## నేటి నుండి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రీడలు

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్:నేటి నుండి జిల్లాలోని వివిధ శాఖలతో క్రికెట్ టోర్నమెంట్ తో పాటు పోలీసు అధికారులు సిబ్బందికి పలు క్రీడలు నిర్వహించనున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడలు ఈ నెల 3 నుండి 6 వరకు కొనసాగనున్నాయని, పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో రెవెన్యూ శాఖ, జెన్ కో, జ్యుడిషరీ, సింగరేణి, మీడియా, ఎక్సైజ్, అటవీ శాఖ జట్లు పాల్గొననున్నాయనిఈ క్రీడలు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంతో పాటు, కాకతీయ స్టేడియం లోజరగనున్నాయని ఎస్పి పేర్కొన్నారు. పోలీసు అధికారులు, సిబ్బందికి 10 ఈవెంట్స్ లలో క్రీడలు నిర్వహించనున్నామని, క్రికెట్, 100 మీటర్స్, 400 మీటర్స్, 4x400 రిలే, హై జంప్, లాంగ్ జంప్, టగ్ ఆఫ్ వార్, బ్యాడ్మింటన్ ,షటిల్ వాలీబాల్ తో పాటు పలు క్రీడలు నిర్వహించనున్నామని ఎస్పి కిరణ్ ఖరే తెలిపారు.

# నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**నెక్కొండలో పలు ప్రభుత్వ వసతి గృహాలను**

**ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**







నెక్కొండ, ఫిబ్రవరి02, మేజర్ న్యూస్ సూర్య: నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల, ప్రభుత్వ పోస్ట్ మెట్రిక్ ఎస్సి బాలుర వసతి గృహం, పోస్ట్ మాట్రిక్ బాలికల వసతి గృహం, పెద్ద కొర్పోల్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబివి) లను కలెక్టర్ డాక్టర్ సత్య శారద, స్థానిక తహశీల్దార్ రాజ్ కుమార్, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ లతో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో రిజిస్టర్లు, వంట గదిని, డైనింగ్ హాల్ ను, స్టోర్ రూమ్ లలో సరకులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి,నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మెనూ ను కచ్చితంగా అమలు చేయాలని, భోజనం తయారు కోసం నాణ్యమైన వస్తువులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ ,కేర్ టేకర్ లు భోజనం వండే సమయాలలో, విద్యార్థులు భోజనం చేసే సమయాలలో కిచెన్ షెడ్, డైనింగ్ హాల్ లలో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం కోసం తయారు చేసిన వంట పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. వంట వండే సిబ్బంది చూసి శుభ్రతతో ఉండాలని సూచించారు. డైనింగ్ హాల్ , కిచెన్ షెడ్ పరిశుభ్రత పాటించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోస్ట్ మెట్రిక్ ఎస్సి బాలుర వసతిగృహంలో విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. వసతి గృహాల్లో ఫిర్యాదుల పెట్టెలను కలెక్టర్ స్వయంగా తెరచి ఫిర్యాదులను పరిశీలించారు. ఏ సమస్య ఉన్నను నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని, సదుపాయల, విద్యా పరంగా కూడా సూచనలు చేయవచ్చని కలెక్టర్ విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్ళు, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.





## పిచ్చికుక్కల స్వైరవిహారం

**ఒకే రోజు ముగ్గురు మనుషులు, 12**

**పశువులపై దాడికి పాల్పడ్డ పిచ్చి కుక్కలు**



డోర్నకల్ 02ఫిబ్రవరి మేజర్ న్యూస్ (సూర్య): వీధి కుక్కలు ఎక్కువ అవ్వడంతో ఆందోళనలో మండలంలోని కోన్ని గ్రామ ప్రజలు భయబ్రాంతులకు గురైతున్నారు.డోర్నకల్ మండలంలోనిహూన్యతండ, లింబ్యాతండ గ్రామాల్లో శనివారం ఒకే రోజు ముగ్గురు పిల్లలపై దాడి చేసి గాయపరచడంతో పాటు 12 పశువులపై దాడి చేసి గాయపరిచి బీభత్సం సృష్టించిన పిచ్చి కుక్కలు. దీనితో రెండు గ్రామాల్లో భయాందోళనలో గ్రామప్రజలు ఏ టైంలో ఎటు నుంచి వచ్చి పిచ్చికుక్కలు కరుస్తాయని రోజంతా పనికి వెళ్లకుండా తమ చిన్నపిల్లలను, పశువులను కాపాడుకుంటూ ఉంటున్నారు.ప్రస్తుతం పలువురు చిన్నపిల్లలు మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.వెంటనే స్పందించి కుక్కల బెడద నుండి తమ గ్రామాలను కాపాడాలని సంబంధిత అధికారులను,ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఎన్నికల దృష్ట్యా ప్రజావాణి రద్దు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి టౌన్ ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఫిబ్రవరి 3 న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియ పూర్తయ్యే వరకు రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

## సామూహిక అక్షర శ్రీకార మహోత్సవం



కాళేశ్వరం ఫిబ్రవరి 2 (మేజర్ న్యూస్ సూర్య) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లో ని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం వసంత పంచమి సందర్భంగా శ్రీ మహా సరస్వతి దేవి ఆలయం లో ఉదయం 9:30 గంటలకు సామూహిక అక్షర శ్రీకార మహోత్సవం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో ఎస్ మహేష్ తెలిపారు.

## కోట గుళ్ళ లో చింతగూడెం

## విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర



గణపురం,ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా కన్నాయిగూడెం, మండలం చింతగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రలో భాగంగా ఆదివారం కోట గుళ్ళను సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు వారికి కాకతీయులు నిర్మించిన కోటగుళ్ల చరిత్రను వివరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల వెంట ప్రధానోపాధ్యాయులు కోరగట్ల రవీందర్ ఉపాధ్యాయులు పర్వతాల సతీష్ కుమార్ రౌతు రాజు, అమిరిశెట్టి సారంగపాణి తదితరులున్నారు.

## ప్రతిష్టాపన మహోత్సవానికి ముస్తాబవుతున్న

# వేణుగోపాల స్వామి దేవాలయం

**ఈనెల 14 నుండి 18 వరకు ప్రతిష్టాపన కార్యక్రమాలు**

**ఆలయ ప్రారంభోత్సవం అనంతరం గ్రామ దేవతల ప్రతిష్టాపన**

**గ్రామస్థుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న భారీ ఏర్పాట్లు**

గణపురం రూరల్, ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని పారిశ్రామిక ప్రాంతమైన చెల్పూర్ గ్రామ పరిధిలోని పాపయ్యపల్లిలోని రామాలయం, వేణుగోపాల స్వామి దేవాలయం ప్రతిష్టాపన మహోత్సవానికి ముస్తాబవుతుంది. వేద పండితుల ఆధ్వర్యంలో ప్రతిష్టాపన మహోత్సవ తేదీలను ఖరారు చేశారు. గతంలో ఉన్న పూర్వపు దేవాలయ స్థలంలోనే నూతనంగా ఆలయాన్ని నిర్మించి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు ఈనెల 14 నుండి 18 వరకు ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా క్రతువులు నిర్వహించనున్నారు. స్వామి వారి ప్రతిష్టాపన మహోత్సవం అనంతరం గ్రామదేవతల ప్రతిష్టాపన కార్యక్రమం కూడా జరగనుంది. రామాలయం వేణుగోపాల స్వామి దేవాలయం తో పాటు గ్రామ దేవతల ప్రతిష్టాపన కార్యక్రమానికి గ్రామస్థులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. నాలుగు రోజులపాటు జరిగే ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా చెల్పూర్ ముస్తాబవుతుంది. పండగ వాతావరణం లో



కార్యక్రమాలు నిర్వహించేందుకు గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు.



# యువత తమ కష్టాన్ని నమ్ముకుని పనిచేసి ఆర్థికంగా ఎదగాలి

## కూల్ మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో

## బిఆర్ఎస్ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి

రాయపర్తి ఫిబ్రవరి 2 (మేజర్ న్యూస్ సూర్య): యువత చదువుకొని ఉద్యోగం రాలేదని నిరాశ చెందకుండా తమ కష్టాన్ని నమ్ముకొని ఏదో ఒక పని చేసి ఆ పనిలో తమ నైపుణ్యాన్ని చూపించి ఆర్థికంగా అన్ని రంగాలలో ఎదగాలని బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి కోరారు మండలంలోని కాట్రపల్లి గ్రామంలో మణికంఠ ఫర్టిలైజర్ షాప్ యజమాని మొర్రి రాజేందర్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మణికంఠ కూల్ మినరల్ వాటర్ ప్లాంట్ ను బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా బిల్లా సుధీర్ రెడ్డి






మాట్లాడుతూ ప్రతి యువతి యువకులలో ఏదో ఒక నైపుణ్యత ఉంటుందని దానిని వారు వెలికి తీసి ఆ పనిలో వారు కష్టపడినట్లయితే ఆర్థికంగా ఎదగవచ్చన్నారు ఎంత చదివిన ఉద్యోగం రాలేదని ఎవరు నిరాశ చెందవద్దు అన్నారు యువత తలుచుకుంటే అసాధ్యం అనుకున్న ఎంతటి పనినైనా సుసాధ్యంగా చేసే శక్తి యువతలో ఉంది అన్నారు యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ యొక్క విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అన్నారు సన్మార్గంలో నడిచి వారు వారిని నమ్ముకున్న తన కుటుంబానికి అండగా నిలిచి ఆర్థికంగా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని ఆయన కోరారు గ్రామాలలో యువతీ యువకులు కలిసిమెలిసి ఉండాలని ఎలాంటి గొడవలకు పోవద్దని లేని పోనీ గొడవలకు పోయి ఇబ్బందులు పడవద్దు అన్నారు ఆయన వెంట గ్రామస్తులు కుందూరు జయపాల్ రెడ్డి భువనగిరి ఎల్లయ్య గిరుక యాకయ్య గిరుక సురేష్ మొర్రి సంధ్య రాజేందర్ రాంపల్లి రాజయ్య ఎండి అన్వర్ మండల శ్రీధర్ చిడిమిళ్ళ అశోక్ కుక్కుడపు జయశ్రీ ప్రభాకర్ గుమ్మడి రాజు శ్రీను కత్తి కత్తియాకయ్య సోమన్న కందుకూరి బిక్షపతి చిన్నబోయిన యాకయ్య గుండ్లపల్లి ఐలయ్య గుండ్లపల్లి కిష్టయ్య బాలగని సోమయ్య తాళ్లపల్లి సుధాకర్ పిండి పోలు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## కొమ్మాల లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే రేవూరి పూజలు

గీసుగొండ ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ సూర్య: కొమ్మాల జాతర ప్రారంభం నాటికి ప్రధాన రహదారి డబుల్ రోడ్డు నిర్మాణం రూ.కోటిన్నరతో పూర్తి చేయనున్నట్లు ఎమ్మెల్యే రేవూరి తెలిపారు. మండలంలోని కొమ్మాల నరసింహస్వామి జాతర మార్చి 6 నుంచి ప్రారంభం కానున్న సందర్భంగా ఎమ్మెల్యే జాతర పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు.జాతర సందర్భంగా కావలసిన సదుపాయాలను ఆలయ అర్చకులను అడిగి తెలుసుకొని వాటిని పూర్తి చేస్తామన్నారు.గుట్ట చుట్టు బండ్లు తిరిగడానికి శాశ్వత మార్గాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు.జాతరకు ఎవరు ఆటంకం కలిగించొద్దని ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే తెలిపారు.

## పోలీస్ క్రీడల్లో రాణించిన జిల్లా పోలీసులకు ఎస్పి కిరణ్ ఖరే అభినందనలు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్: కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో భూపాలపల్లి జిల్లా పోలీసులు సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఆర్ పోలీసు కానిస్టేబుళ్లు శశిధర్, రమీజ్ హుస్సేన్ బాస్కెట్ బాల్ ఈవెంట్లో కాంస్య పథకం పతకాన్ని గెలుచుకోగా, ఆదివారం ఎస్పి కిరణ్ ఖరే విజేతలను అభినందించారు.

## క్రీడలపై దృష్టి సారించాలి



రాయపర్తి, ఫిబ్రవరి 2(మేజర్ న్యూస్ సూర్య):యువత క్రీడలపై దృష్టి సారించాలని మాజీ జడ్పీటిసి రంగు కుమార్ గౌడ్ అన్నారు. మండలంలోని మైలారం గ్రామంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆదివారొ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల నైపుణ్యతను వెలికి తీసేందుకు వారిలో సమైక్యత భావాన్ని పెంపొదించడానికి ఈ టోర్నమెంట్ ఉపయోగ పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ₹పూస మధు,లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి,ఉప్పుగల్ల శ్రీనివాస్, పరుపాటి రాజిరెడ్డి, సంకినేని ఎల్ల స్వామి, ఎండి అశ్రాఫ్ పాషా, కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వెలుగు నంది పురస్కారాల అవార్డులు అందుకున్న అర్చకులు

ఏటూరు నాగారం ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ సూర్య : స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు 2025. పురస్కరించుకొని. తెలుగు వెలుగు నంది పురస్కారాల మహోత్సవ అవార్డులను ఆదివారం తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ సౌజన్యంతో కాళోజి తెలుగు పురస్కార అవార్డులకు. ఏటూరు నాగారం. రామాలయం అర్చకులు నాగేశ్వరరావు శర్మ. సాయిబాబా దేవస్థానం ప్రధాన అర్చకులు భాను ప్రకాష్ శర్మ. మల్లూరు దేవస్థానం అర్చకులు రాజశేఖర్ శర్మ లకు అవనిగడ్డ జనసేన ఎమ్మెల్యే మాజీ డిప్యూటీ స్పీకర్ బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగాఅవార్డులు ప్రధానం చేయడం జరిగింది. ఇట్టి అవార్డులను ఆంధ్రప్రదేశ్. తెలంగాణ. తమిళనాడు. కర్ణాటక. ఒరిస్సా. మహారాష్ట్ర. పాండిచ్చేరి. రాష్ట్రాల్లోని అర్చక రంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు వారి సేవలను గుర్తించి తెలుగు వెలుగు నంది పురస్కారం 2025 అందించడం జరిగింది. మానవ జన్మ ఎత్తినందుకు ఎంతో కొంత సార్ధకత ఉండాలి ఏదో సాధించాలి తాను కొందరికైనా మరొక దర్శకంగా ఉండాలని ఏ







కొందరిలో ఈ తపన ఉంటుంది. అలాంటి వారి చరిత్రలో నిలిచిపోతారు. ఆణిముత్యం లాంటి అతిరథ మహా రదులను వారి ప్రతిభ పాటవాలను కృషిని ప్రశంసిస్తూ. భవిష్యత్తులో మరెన్నో అద్భుతాలు విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ. వారిని ప్రోత్సహిస్తూ. బాసర జ్ఞాన సరస్వతి దేవి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని. పురస్కారాలు అందించడం అభినందనీయం అన్నారు. జాతీయస్థాయిలో అందించే ఇట్టి అవార్డులకు మన ములుగు ప్రాంతం ఏటూర్ నాగారం మంగపేట మండలాలకు చెందిన అర్చకులు ఎంపిక కావడంపై. అవార్డు అందుకోవడంతో ఆలయ అర్చకులను గ్రామ ప్రజలు షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, వైస్ చైర్మన్ పర్వతాల కుమార్ స్వామి, కార్యదర్శి బచ్చు సతీష్ కుమార్, కోశాధికారి చిందుకూరి వెంకట్రావు,ఆలయ పర్యవేక్షకులు కడివెండి నరసింహ చారి, మైనర్ బాబు జగదీశ్, అభినందనలు తెలిపారు



## డప్పులు పంపిణీ చేసిన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య

జఫర్ గడ్, ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 7న హైదరాబాద్ లో వేల గొంతుకలు లక్ష డప్పుల ప్రదర్శనలో పాల్గొనే మండల కేంద్రంలోని డప్పు కళాకారులకు మండల కేంద్రానికి చెందిన నియోజకవర్గంలో కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య ఆదివారం డప్పులు పంపిణీ చేశారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు మద్దతు ఇచ్చి పెద్ద ఎత్తున బహిరంగ సభలకు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాటికాయల ఎల్లయ్య, ఇల్లందుల మొగిలి, ఎంఎస్ఎఫ్ నాయకులు హరికృష్ణ కాంగ్రెస్ నాయకులు నీలం రాజయ్య, నల్ల బోయిన రాజు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ బహిరంగ సభను విజయవంతం చేయండి



జఫర్ గడ్, ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ సూర్య: సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా ఫిబ్రవరి 4వ తేదీన జనగామలో సిపిఐ పార్టీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి జువారి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో బహిరంగ సభకు సంబంధించిన కరపత్రములు విడుదల చేసిన అనంతరొ ఆయన మాట్లాడుతూ, దేశ సంపద సృష్టికర్తలైన కార్మిక,కర్షక, శ్రామిక జన బాధలు కష్టాలు పోవడానికి రూపొందించబడ్డ కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని మన భారతదేశంలో 1925 డిసెంబర్ 26వ తేదీన ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్ పట్టణంలో ఫ్యూచర్ నలుమూల నుండి వచ్చిన ముఖ్య నాయకులతో మొదటి సభ జరిగి, కమ్యూనిస్టు పార్టీ స్థాపించడం జరిగిందని అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ ముఖ్య నాయకులు కూనంనేని సాంబశివరావు, తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు హాజరైతారని అని తెలిపారు బహిరంగ సభలో సిపిఐ పార్టీ 100 సంవత్సరాల గమ్యం గమనం స్మరించుకుంటూ భవిష్యత్తుకు బాటగా నాయకులు వివరిస్తారు. ప్రజానాట్యమైనది కళారూపాలు ఉంటాయి. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు యాకుబ్ పాషా, కాజామియా, మహిబూబ్ జానీ అన్నెపు విష్ణు నూర్జన్ శమినా బేగం సాంబాలక్ష్మి మశ్రీనా గుజ్జరి సజ్జన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదకరంగా సోమన్ పల్లి వంతెన



**పగుళ్లతో తేలిన ఇనుప చువ్వలు... విరిగిన సైడ్ రేయిలింగ్**

**పట్టింపులేని అధికారులు**

**మరమత్తు పనులు చేయాలి**







మల్హర్, ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా – పెద్దపల్లి జిల్లా సరిహద్దులోని అడవి సోమనపల్లి – పివి నగర్ గ్రామాల సరిహద్దుల్లోని మానేరు వంతెన పై భారీగా పగుళ్లు తేలి ఇనుప చువ్వలు తేలి అత్యంత ప్రమాదకరంగా మారింది. ద్విచక్ర వాహన దారులకు ఈ వంతెన పై ప్రయాణం ప్రాణాలతో చెలగాటం అనే చందంగా మారింది. ప్రయాణికుల సౌకర్యార్థం ఎంతో ప్రతిష్టాత్మకంగా 1971 లో అప్పటి దివంగత మాజీ ప్రధాని పివి నరసింహారావు చేతుల మీదుగా ప్రారంభించిన ఈ వంతెన నిర్మాణం స్ప్రింగ్ సిస్టమ్ తో నిర్మించారు. ఈ వంతెన పై నుండి నిత్యం వేలాది వాహనాలు కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, ఖమ్మం, కాళేశ్వరం మీదుగా సిరోంచ, మహరాష్ట్ర కు ఎందరో ప్రయాణానికులు నిత్యం ప్రయాణం చేస్తున్నారు. ఇదే కాకుండా వందలాది ఇసుక బొగ్గు లారీలు, గోదావరిఖని, హైదరాబాద్ కరీంనగర్ తదితర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రస్తుతం శిథిలావస్థకు చేరిన బ్రిడ్జిపై మధ్యలో సందులు ఏర్పడి నిర్మాణంలో ఉపయోగించిన ఇనుపరాడ్లు పైకి తేలాయి. అదే కాకుండా వంతెన కు సైడ్ రేయిలింగ్ విరిగి పోయింది. ఈ వంతెన పై నుండి వెళ్లే వాహనదారులు ప్రమాదానికి గురయ్యే విధంగా మారి అత్యంత ప్రమాదకరంగా మారింది. ఈ వంతెన శిథిలావస్థకు చేరిన విషయం పై అనేకమార్లు పలువురు ప్రజలు ప్రయాణికులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా అటు అధికారులకు ఇటు ప్రజాప్రతినిధులకు ఏమాత్రం చలనం రావడం లేదని ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దట్టమైన అటవీ ప్రాంతంలో ఉండే ఈ వంతెన పై రాత్రి వేళల్లో జరగరాని ప్రమాదం జరిగితే పరిస్థితి ఏమిటని పలువురు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తిసుకొని ఇరు జిల్లాల సరిహద్దులోని ఈ వంతెనకు మరమ్మతు పనులు చేపట్టాలని పలువురు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.








మానవ హక్కుల సంఘం పేరు చెప్పి

# 2 లక్షల డిమాండ్

## పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధితుడు

స్టేషన్ ఘనపూర్,ఫిబ్రవరి2,మేజర్ న్యూస్(సూర్య): మానవహక్కుల సంఘం పేరు చెప్పి రెండు లక్షలు ఇవ్వాలంటూ తనను వేధింపులకు గురి చేస్తున్నారని వారి నుంచి తనను కాపాడాలని కోరుతూ బాధితుడు ముక్కెర రవి ఆదివారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాధితుడు రవి విలేకర్లతో మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామానికి చెందిన పల్లెపాటి సోమిరెడ్డి అనే వ్యక్తి అతను మానవ హక్కుల సంఘం మండలాధ్యక్షుడనని వారికి ఖర్చులు ఉంటాయని పొలం వద్దకు వెళ్తున్న తనను అడ్డగించి రెండు లక్షల డిమాండ్ చేశాడని బాధితుడు రవి వాపోయారు.నా దగ్గర అంత డబ్బు లేదని నేను ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాయని బాధితుడు చెప్పడంతో నీవు వ్యాపారం ఎలా చేస్తావో గ్రామంలో ఎలా తిరుగుతావో నీ అంతు చూస్తానని సోమిరెడ్డి తనను బెదిరిస్తున్నాడని పేర్కొన్నారు. అందులో భాగంగా గత నెల 26 వ తేదీన తాను పొలం వద్దకు వెళ్తున్న క్రమంలో సోమిరెడ్డి 10 మంది మానవ హక్కుల సంఘం సభ్యులను తీసుకువచ్చి దారి మధ్యలో తనను అడ్డగించి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు.తాను ఇవ్వలేనని అనడంతో తనపై అక్రమ కేసు పెట్టి తనను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు.వారి బెదిరింపులు తట్టుకోలేక మానవ హక్కుల సంఘ వారి నుంచి తనను కాపాడాలని కోరుతూ పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.కావున పోలీసు వారు వెంటనే స్పందించి వారి నుంచి తనకు రక్ష కల్పించాలని బాధితుడు కోరాడు.

# యుద్ధ భేరి కి తరలిన ముదిరాజ్ లు



మల్లూర్, ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్ సూర్య : వరంగల్ ఆరట్స్ కళాశాల గ్రౌండ్ లో జరిగిన బిసి రాజకీయ యుద్ధబేరికి హలో బిసి చలో వరంగల్ సభకు ఆదివారం మండలంలోని తాడిచర్ల, ఎడ్లపల్లి, కొయ్యూరు, రుద్రారం తదితర గ్రామాల నుండి భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ నాయకులు పలువురు మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు, జనాభా ప్రాతిపదికన ముదిరాజ్ కులస్థులకు అన్ని రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలని బిసి విద్యార్థులకు పూర్తి ఫీజ్ రియంబర్స్మెంట్ కల్పించాలని ముదిరాజ్ కులస్థులను బిసి ఏ జాబితాలోకి చేర్చాలని డిమాండ్ చేస్తూ సభకు తరలి వెళ్లారు. ముదిరాజ్ మహాసభ నాయకులు ఆకుల నర్సింగం, ఆకుల పర్వతాలు, ఆకుల స్వామి, గోసుకుల లక్ష్మయ్య, జిల్లా యువత ఉపాధ్యక్షులు ముద్రవేణి సురేష్, మాత్స్య శాఖ డైరెక్టర్లు ఆకుల రాజేశం, సుంకరి చంద్రయ్య, బోనగిరి ఓదెలు,బొంతల శంకర్, ఆకుల లక్ష్మయ్య,మల్లవేణి రాజయ్య,చొప్పరి రాజేందర్, చొప్పరి రాకేష్,కుంట భూమయ్య, ముద్రవేణి కిష్టయ్య, గోసుకుల రాములు, గోసుకుల ప్రశాంత్, ఆకుల రాజేశం తదితరులు తరలి వెళ్లారు.

# వికసిత్ భారత్ కు బాటలు వేసిన బడ్జెట్



పరకాల, ఫిబ్రవరి 02, మేజర్ న్యూస్, 2047 వికసిత్ భారత్ కు కేంద్ర బడ్జెట్ బాటలు వేసిందని బిజేపి జిల్లా మహిళా మోర్చా మాజీ ప్రధాన కార్య దర్శి ఆర్ పి సంగీత అ న్నారు. పేదలు, యువత, రైతులు, మహి ళలు, మధ్య తరగతి కుటుంబా లకు, అన్ని వర్గాలకు సమన్యాయం చేసే విధంగా 8వ సారి కేంద్రం బడ్జెట్ ప్రవేశ పెట్టిందని తెలిపారు. మధ్య తరగతి వారికి , ఉద్యోగులకు ఇన్ కమ్ టాక్స్ 12 లక్షలకు పెంచడం చాలా సంతోషకరమన్నారు. స్వయం ఉపాధి పొందే యువతకు అవకాశాన్ని పెంచుతూ ఎంఎస్ఎంఈ లు, చిన్న పరిశ్రమలకు రుణ పరిమితిని పెంచి వారికి చేయూతను ఇచ్చిన బడ్జెట్ అన్నారు. కొత్తగా 75 వేల మెడికల్ కాలేజి సీట్లు, క్రిసాన్ క్రెడిట్ కార్డులు, వృద్దలకు వచ్చే బ్యాంకు వడ్డీ పై పన్ను మినహాయింపు, వ్యవసాయానికి , విద్యకు , ఆరోగ్యానికి అత్యధిక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కు ఆర్ పి సంగీత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి రు.100116 లు అందజేసిన మాజీ ఎంపీటీసీ గోనెల ఉపేందర్ దంపతులు



స్టేషన్ ఘనపూర్, ఫేబ్రవరి2,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని శ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయ ఆవరణలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి ముదిరాజ్ మహాసభ నాయకుడు, మాజీ ఎంపీటీసీ గోనెల ఉపేందర్ లత దంపతులు ఒక లక్ష నూట పదహారు రూపాయల విరాళం ఆలయ అర్చకుడు కలకోట రామానుజ చార్యులుకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ ఆంజనేయస్వామి భక్తునిగా తన వంతు సహాయంగా లక్ష నూట పదహారు రూపాయలు అందజేయడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు.గుడి నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఒక లక్ష నూట పదహారు రూపా యల విరాళం అంద చేసిన ఉపేందర్ ను అర్చకుడు రామాను జాచార్యులతోపాటు గ్రామ ప్రజలు అభినందించారు.ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలని అర్చకుడు కోరారు. ఈ కార్యక్రమంలో కలకోట రంగచార్యులు, కుంభం నరేందర్, మధు, అక్షయ్, ధరణి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గానికి మొండిచేయి కేంద్ర బడ్జెట్

## బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు



నర్సంపేట, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ (సూర్య): కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కార్మిక వర్గానికి మొండి చేయి చూపిందని ఆరోపించారు బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం తీసుకురావడానికి అనేక సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాల్సిన తరుణంలో ఆ దిశగా బడ్జెట్లో కేటా యింపులు, కేటాయించకపోవడం దారుణమని అన్నారు. ఇప్పటికే ఉన్న భవన నిర్మాణ కార్మిక 1996 చట్టం లో అనేక సంక్షేమ పథకాలకు నిధుల కేటాయింపు లేక నిర్మాణరంగంలో పనిచేస్తున్న కార్మికులు లబ్ధి పొందలేకపోతున్నారని, దేశవ్యాప్తంగా స్కీం వర్కర్లుగా ఉన్న ఐసిడిఎస్, సర్వ శిక్ష అభియాన్ లలో పనిచేస్తున్న చిరు ఉద్యోగులకు కూడా నిధులు కేటాయించలేదని ఫలితంగా పిఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనం లాంటి కనీస సౌకర్యాలు పొందలేకపోతన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు నష్టం జరిగే నాలుగు లేబర్ కోడ్ లకు ఊతం ఇచ్చే విధంగా కార్పొరేట్ శక్తులకు మరోసారి మోడీ ప్రభుత్వం అండగా నిలబడ్డదని దుయ్యబట్టరు. ఉద్యోగ కార్మికులు సంఘటితమై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటితంగా ఉద్యమించాలని సమయం వచ్చింది అని పిలుపునిచ్చారు.

# బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సహా కార్యదర్శిగా సదానందం గౌడ్



శాయంపేట, ఫిబ్రవరి 2,మేజర్ న్యూస్ సూర్య: బీడీ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బత్తిని సదానందం గౌడ్ ఏకగ్రీవ ఎన్నికయ్యారు. శాయంపేట మండల కేంద్రానికి చెందిన సదానందం గౌడ్ తను 30 సం గా సిపిఐ పార్టీ ఉద్యమంలో పనిచేస్తూ, శాయంపేట సిపిఐ మండల కార్యదర్శి గా, బీడీ వర్కర్స్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.ఈ సందర్భంగా సదానందం గౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు , ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి , సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కేంద్ర బడ్జెట్ లో గిరిజనులకు తీవ్ర అన్యాయం

## సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ సంతోష్ నాయక్



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్: పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపుల్లో గతంలో ఎన్నడు లేని విధంగా గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్ర అన్యాయం జరిగిందని సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ నాయక్ ఒక ప్రకటనలో ఆరోపించారు. వికసిత్ భార త్ అంటూ ప్రచారాన్ని ఊదరగొట్టిన కేంద్ర బిజెపి ప్రభుత్వం గిరిజనులను మరింత పేదరికంలో నెట్టే విధంగా బడ్జెట్ కేటాయింపులున్నాయని విమర్శించారు. మొత్తం 50,65,345 కోట్ల బడ్జెట్ లో దేశ గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగబద్ధంగా కేటాయింపులు చేయాల్సినా 7 శాతం ప్రకారం గిరిజన సబ్ ప్లాన్ కు 3,54,574 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం 1,29,249 కోట్లు మాత్రమే కేటాయించి గిరిజనులకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఇందులోనే గిరిజన వ్యవహారాల శాఖకు గత ఏడాది 13,000 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్ లో అదనంగా కేవలం 1925 కలిపి 14,925 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని విమర్శించారు. గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఉపయోగపడే రంగాల్లో కేటాయింపులు పూర్తిగా తగ్గించి కార్పొరేట్లు,బడా కాంట్రాక్టర్లు, ధనవంతుల ప్రయోజనాలకు లబ్ధి చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేసిందని అన్నారు. రాజ్యాంగబద్ధంగా 275(1) అధికరణ ద్వారా షెడ్యూల్ ప్రాంత గిరిజనుల అభివృద్ధికి గ్రాంట్ గా ఇవ్వాల్సిన నిధులను సైతం పెంచకపోవడం దుర్మార్గమని ఆరోపించారు. దీనికి గతేడా 1541 కోట్లు కేటాయించగా ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా అదనంగా కేటాయించలేదని వాపోయారు.

# దద్దరిల్లిన బీసీ రాజకీయ యుద్ధభేరి సభ

### వాటాకై హనుమకొండలో గర్జించిన బీసీలు

### పాల్గొన్న జాతీయ, రాష్ట్ర ఉద్యమ నాయకులు

హనుమకొండ ప్రతినిధి ,ఫిబ్రవరి 02, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానములో ఆదివారం జరిగిన బీసీ రాజకీయ యుద్ధభేరి సభ దద్దరిల్లింది. వందకు పైగా గల బీసీ కులాలు తీన్మార్ మల్లన్న సారథ్యంలో ఏర్పాటు చేసిన ఈ సభకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో తమ వాటాకై గర్జించారు. సభకు ముఖ్య అతిథిగా తీన్మార్ మల్లన్న హాజరు కాగా తమిళనాడుకు చెందిన రాజ్యసభ సభ్యులు విల్సన్, బీసీ మండల్ మనుమడు ప్రొఫెసర్ సూరజ్ మండల్, రాష్ట్ర మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, రాజ్య సభ సభ్యులు, బీసీ ఉద్యమ నిర్మాత ఆర్ క్రిష్ణయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం కన్వీనర్ టి. చిరంజీవులు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, జమాతే ఇస్లామి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎంకేఎం జాఫర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు క్రిష్ణ గౌడ్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో గడిచిన 77 సంవత్సరాలుగా బీసీలకు తీరని అన్యాయం జరుగుతున్నదని అన్నారు. గొర్రెలు, బర్రెలు, ఇండ్లు, స్థలాల కోసం అగ్రవర్ణాల నాయకులను అడుక్కుంటూ బీసీలు బిక్షగాళ్లలా బతుకుతున్నారని అన్నారు. బీసీల జనాభా 60 శాతం పైగా ఉన్నా కూడా రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో వివక్షకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలకు అన్యాయం జరుగుతున్నదని తెలిసినా ఆయా రాజకీయ పార్టీలలోని బీసీ నాయకులు స్పందించడం లేదని, ఆత్మ పరిశీలన చేసుకోవడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా కార్పొరేట్ వర్గాల కోసం పని చేస్తున్నదని, బీసీల



సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు. ఇప్పటికైనా రాజ్యాధికారంలో భాగస్వామ్యం కోసం కొట్లాడి సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ బిల్లును రద్దు చేయాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సభకు జిల్లా బీసీ జేఏసి చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అధ్యక్షత వహించగా వివిధ సంఘాల నాయకులు ఈగ మల్లేషం, సురేష్ యాదవ్ ఏపూరి సోమన్న, మిట్టపల్లి సురేందర్, బొనగాని యాదగిరి గౌడ్, చాపర్తి కుమారస్వామి,తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతా చారి తల్లి శంకరమ్మ, ఎం. కుమార్ యాదవ్, వేణుగోపాల్ గౌడ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.







## సొసైటీ డైరెక్టర్ చీదురు కిష్టయ్యా కు నివాళులు

పర్వతగిరి (ఫిబ్రవరి 2 )సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన చీదురు కిష్టయ్యా గత కొద్దిరోజులుగా హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శనివారం మరణించారు.ఆ కుటుంబానికి పర్వతగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ రావు పరమార్శించి నివాళులు అర్పించారు. గ్రామంలో ప్రతి ఒక్కరితో అనుబంధాలు ఏర్పాటు చేసుకొని మంచి గౌరవాన్ని సంపాదించుకున్న చీదురు పుష్టయ్యా మన మధ్యన లేకపోవడం బాధాకరమైన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఈ డైరెక్టర్ గంగాధరరావు టౌన్ అధ్యక్షులు పూసం రామచందర్ సీనియర్ నాయకులు సునీల్ రావు అయినవోలు దేవస్థానం డైరెక్టర్ భువనచందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ మహేంద్ర రంగు జనార్ధన్ సురేందర్రావు కంటె సుధాకర్ సతీష్ సమ్మయ్య నరసయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ రమేష్ దుర్గేష్ వీరస్వామి వెంకటేశ్వర్లు కనకరాజు పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరిని పరామర్శించిన చల్లా

పరకాల, ఫిబ్రవరి 02, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి కొద్దిరోజుల క్రితం మృతి చెందగా ఆదివారం పరకాల మాజీ





ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వెంకట్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట మాజీ కౌన్సిలర్లు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చల్లా





పరకాల రూరల్ ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్:పరకాల మండలం వెల్లంపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు పెండ్యాల రవీందర్ తండ్రి పెండ్యాల సమ్మయ్య కొద్దిరోజుల క్రితం ఆరోగ్యంతో మృతిచెందడం జరిగింది. ఆదివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మృతుడు సమ్మయ్య నివాసానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా గ్రామంలో ఇటీవలే మృతిచెందిన వడ్ల మల్లయ్య కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరార్శించారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు నేతాని శ్రీనివాస్ రెడ్డి పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి పరకాల మండల అధ్యక్షులు మండల మాజీ వైస్ ఎంపీపీ చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి గ్రామ మాజీ సర్పంచి కృష్ణ సొసైటీ డైరెక్టర్ పంచగిరి శ్రీనివాస్ నాయకులు గంట సమ్మిరెడ్డి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## లక్షల డప్పులు వేల గొంతుల

## మహా ప్రదర్శన వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ

హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ సూర్య: మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరుగు లక్షల డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శనతో ఎస్సీల వర్గీకరణ చేయకుండా మాదిగలకు అన్యాయం చేస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వనికి, ప్రపంచానికి మాదిగల ఆవేదన తెలిసేలా చేస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అన్నారు. ఆదివారం నయీంనగర్ లో ఫిబ్రవరి 7న జరుగు లక్షల డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ఆవిష్కరణ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొక్క రాజేష్ మాదిగ ఆధ్వర్యంలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గద్దల సుకుమార్ మాదిగ మాట్లాడుతూ ఆగస్టు ఒకటిన ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పి ఐదు నెలలు గడుస్తున్నా నిమ్మకు నీరెత్తనట్టు మాలలకు తలొగ్గి వర్గీకరణ చేయకుండా మాదిగలకు అన్యాయం చేస్తున్నాడని దీన్ని వ్యతిరేకిస్తూ ఎస్సీల వర్గీకరణ చేయకుంటే రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వానికి మాదిగల ఆవేదన ఏంటో చూపిస్తామని ఆయన అన్నారు. ఫిబ్రవరి 7 లోగా వర్గీకరణ అమలు చేయకుంటే కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాదిగలు మరో పోరాటానికి సిద్ధమవుతారని హెచ్చరించారు. వర్గీకరణ అమలు కోసం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న మాదిగల సాంస్కృతిక ఆయుధమైన డప్పు ప్రదర్శనతో తమ ఆవేదన ఆగ్రహం ఏంటో ప్రభుత్వానికి తెలిసేలా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చాగంటి ప్రకాష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొక్క రాజేష్, డివిజన్ అధ్యక్షులు ఎర్ర రాము, మండల కార్యదర్శి దామెర అరుణ్, దామెర శ్రీనివాస్, ల్యాధల్ల పవన్, ఎర్ర మహేందర్, శిలువేరు ఏళ్ల స్వామి, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ



కేసముద్రం,ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము నాగరాజు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న చలో హైద రాబాద్ కు సంబంధించిన వాల్ పోస్టర్స్, కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మా ర్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంద విక్రమ్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా నాయకులు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ, వీహెచ్పీఎస్ రాష్ట్ర నాయకులు పోలే పాక శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బిర్రు యుగంధర్ మాదిగ, టిఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు పందుల సంజీవ మాదిగ, కేసముద్రం మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వల్లందాస్ రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల సహాయ కార్యదర్శి వల్లందాస్ శ్రీనాథ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాంకాల కట్ట మల్లు మాదిగ, కేసముద్రం విలేజ్ అధ్యక్షులు వల్లం దాస్ మహేష్, కోరుకొండ పల్లి అధ్యక్షులు మంకాల కరుణాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంకాల సారయ్య, మంకాల వెంకన్న, పెండల రవి, వల్లందాస్ నవీన్,మట్టె సాగరిక తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుల ప్రదర్శనను విజయవంతం చేయాలి



### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏక శంకర్ మాదిగ

### నాగారం గ్రామంలో డప్పు కళాకారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

పరకాల రూరల్ ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఈనెల 7న తలపెట్టిన లక్ష డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఆదివారం పరకాల మండలం నాగారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏక్ శంకర్ మాదిగ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరించి ప్రచారం నిర్వహించి డప్పు కళాకారుల సంఘం నాగారం నూతన గ్రామ కమిటీ ఏకు శంకర్ మాదిగ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎంచుకోవడం జరిగింది. గ్రామ మాదిగ రక్త బంధువులను ఉద్దేశించి ఏకు శంకర్ మాదిగ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిర్ర చిటికెన పుల్ల సంకన డప్పు వేసుకొని ప్రతి ఇంటి నుండి బయలుదేరి హైదరాబాద్ కు తరలివచ్చి మాదిగల ఆత్మగౌరవానికి ప్రతీక అయినటువంటి డప్పును ప్రపంచానికి చాటి చెప్పేలా లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. నాగారం ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షునిగా పసుల రాజశేఖర్ మాదిగ. ఉపాధ్యక్షులుగా పసుల రవి .చిలువేరు సాంబయ్య మాదిగ.లు ప్రధాన కార్యదర్శిగా రామంచ ఆదినారాయణ మాదిగ. కార్యదర్శిగా పోలేపాక రాజేష్ .పసుల భీమరాజు మాదిగ.లు ప్రచార కార్యదర్శిగా పసుల మధుకర్ మాదిగ. కోశాధికారిగా పసుల సాంబయ్య మాదిగ .గౌరవ సలహాదారులుగా పసుల సంపత్. పసుల శ్రీనివాస్. ఈర్ల అశోక్ .బొమ్మకంటి శంకర్. పసుల రమేష్ మాదిగ.లను కార్యవర్గ సభ్యులుగా మామిడి రత్నాకర్ .పరికి శ్రీనివాస్ .రత్న .కరుణాకర్ .పసుల స్వామి. మామిడి స్వామి మాదిగ.లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో నాగారం మాదిగ రక్త బంధువులు పాల్గొన్నారు

# యాదవ సంఘం అధ్యక్షులుగా వంగ రాజు కుమార్



కమలాపూర్ ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామ యాదవ సంఘం సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. సమావేశంలో యాదవ సంఘం నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా గొర్రె రాజయ్య యాదవ్, వంగ సాంబయ్య యాదవ్, గొర్రె సారయ్య యాదవ్, కొడారి సాంబయ్య యాదవ్, వంగ సారయ్య యాదవ్,గ్రామ అధ్యక్షులుగా వంగ రాజు కుమార్ యాదవ్, ఉపాధ్యక్షులుగా కొడారి నరేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా గొర్రె కుమారస్వామి యాదవ్, కోశాధికారిగా కొడారి శ్రీనివాస్ యాదవ్, ప్రచార కార్యదర్శి చిలువేరు నవీన్ యాదవ్, డైరెక్టర్లుగా కొడారి ఓదెలు, మిరియాల రాజు, కొడారి రాజు, కోల



నరేష్, వంగ చంద్రశేఖర్ లను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వంగ రాజు కుమార్ యాదవ్ మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. యాదవుల సమస్యల పరిష్కారానికి తమ వంతు పాత్ర పోషిస్తామని తెలిపారు. యాదవ సంఘం నూతన కమిటీకి వివిధ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ఆవిష్కరణ



కమలాపూర్ ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ సూర్య :- ఈనెల 7 వ తేదీన హైదరాబాదులో జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహాప్రదర్శన వాల్ పోస్టర్ ను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ముత్యాల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ గా భావిస్తూ వివిధ కుల సంఘాలతో పాటు మేధావులు మద్దతు తెలుపుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం దున్నపోతు మీద వర్షం పడ్డదన్నట్లుగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష డప్పుల శబ్దం తో వెయ్యి గొంతుల స్వరంతో వర్గీకరణ వ్యతిరేకిస్తున్న వారి గుండెలదిరేలా మోత మోగుతుందని అన్నారు. ప్రభుత్వ,ప్రైవేట్ ఉద్యోగులు గా పని చేస్తున్న మాదిగ బిడ్డలు ఆ ఒక్క రోజు ఉద్యోగాలకు సెలవు పెట్టి వర్గీకరణ కై మందకృష్ణ తో అడుగేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామంలో ఒక్కొక్క గడప నుండి ఒక్కొక్క డప్పు తో మాదిగ బిడ్డలు కదలి రావాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి శనిగరపు రవీందర్ మాదిగ, నద్దునూరి ప్రసాద్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఇసంపెల్లి రమేష్ మాదిగ, మండల కార్యదర్శి ప్రభాకర్ మాదిగ, సీనియర్ నాయకులు కుమార్ మాదిగ, మాట్ల వెంకటేశ్వర్లు మాదిగ, మాట్ల రమేష్ మాదిగ, పుల్ల వినోద్ కుమార్ మాదిగ, పుల్ల శోభన్ మాదిగ, పుల్ల శ్రీనివాస్ మాదిగ, మాట్ల ఐలయ్య మాదిగ, పుల్ల రామస్వామి మాదిగ, ఇసంపెల్లి రవీందర్ మాదిగ, దాసరి రవీందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ లో ఉన్న డబ్బులు చెల్లించాలి



**సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్**

కేసముద్రం, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగడ్డలో ఆదివారం రాపోలు సమ్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు నాయకులు జల్లే జయరాజు పాల్గొని మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2024 సంవత్సరంలో ఉపాధి హామీ కూలీలు ఆటోలలో వెళ్లి కూలి పనులు చేసినా ఇప్పటి వరకు కూలీలకు డబ్బులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు డబ్బులు చెల్లించడంలో అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ లో ఉన్న డబ్బులు చెల్లించాలని, లేనియెడల సంబంధిత ఆఫీసు ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో ధర్నా చేపడతామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఉపాధి హామీ పనికి ముడి పెట్టకుండా నిరుపేద లందరికి సంవత్సరానికి రూ. 12 వేలు ఇవ్వాలని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని జయరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాపోలు యాకమ్మ, భూలక్ష్మి, ఆలకుంట్ల సమ్మక్క,ముద్దంగుల సరిత,రాపోలు స్వరూప, సావిత్ర,సమ్మక్క, ముద్దంగుల శారద , సంపత్,సరిత,రాజు,శిరీష తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం హర్షనీయం

**మాదిగ జర్నలిస్టుల ఫోరం**

**జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్**

నడికుడ ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్:మూడు దశాబ్దాలుగా సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం హర్షనీయమని ఈ అవార్డు మందకృష్ణ మాదిగ కే కాకుండా బడుగులకు దగ్గిన గౌరవం అని తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెపాక భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎత్తిన జెండా దించకుండా. తను నమ్మిన సిద్ధాంతం కోసం కడదాకా పోరాడుతున్న మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించడం అంటే ఇది సామాజిక ఉద్యమాలు చేస్తున్న వారికి మరింత ప్రోత్సహించే విధంగా భవిష్యత్ తరాలకు ఆదర్శవంతంగా నిలిచే విధంగా ఉండడం



కోసమే ఇలాంటి అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డు ఇచ్చి గౌరవించడం ఎంతో సంతోషకరమన్నారు. మందకృష్ణ మాదిగకు ఈ పురస్కారాన్ని ప్రకటించిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర ప్రభుత్వానికి కోడెపాక భాస్కర్ తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేత



తరిగొప్పుల ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ (సూర్య)తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన యనమల్ల ప్రవీణ్ అనారోగ్యానికి గురికాగా విషయాలు తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ ఆదివారం రోజున హాజరై ప్రవీణ్ ను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ అర్జున సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు ఉదయ్ కుమార్ దాసు వీర గ్రామాల చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



పరకాల రూరల్ ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్:పరకాల మండలం నాగారం గ్రామంలో కూరాకుల పద్మ - ఎల్లయ్య దంపతుల కుమార్తె ప్రత్యూష వివాహ మహోత్సవంలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి చిరుకానుక అందజేయడం జరిగింది. అనంతరం నడి కూడ మండలంలోని సాయిరాం గార్డెన్ లో మండలంలోని వరి కోల్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు ఓనపాకల రాధా రాజయ్య కుమార్తె శ్రీవిద్య వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు నేతాని శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు మాజీ వైస్ ఎంపీపీ చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి పరకాల సింగల్ విండో మాజీ చైర్మన్ గుండెబోయిన నాగయ్య నాయకులు రత్నాకర్ రెడ్డి యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సంత్ సేవాలాల్ జయంతినిప్రభుత్వ సెలవు దినముగా ప్రకటించాలి- తెలంగాణ ఉద్యమకారుడు గుగులోతు నరేష్



నెల్లికుదురుఫిబ్రవరి 2 మేజర్ న్యూస్(సూర్య) భారతదేశంలో ఉన్న 15 కోట్ల బంజారాల ఆరాధ్య దైవమైనటువంటి సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని ప్రభుత్వ సెలవు దినముగా ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు గూగులోతు నరేష్ అన్నారు. ఆదివారం మండలంలోని రత్తి రామ్ తండాశివారువుష్క చంద్రుతండా చెందిన గుగులోతు నరేష్ చెన్నై టి నగర్ కాలనీప్రెస్ క్లబ్ ఏర్పాటుచేసి విలేకరులతో చరవాణిలో మాట్లాడుతూసంత్ సేవాలాల్ 1739 ఫిబ్రవరి 15న జన్మించారనితమ జాతిని గుర్తించడానికి గొప్ప నాయకుడిగపోరాడి గిరిజనుల గుండెల్లో దైవంగా నిలిచిపోయారని,ఆయనజయంతినిసెలవు దినంగా ప్రకటించడానికి 2023, 24 సంవత్సరాలలోరాష్ట్రంలో ఉన్న ఎమ్మెల్యే, ఎంపీ,కార్పొరేటర్లకు,33 జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రం ఇచ్చినందుకుగాను తెలంగాణ బంజారాల తరఫున ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు. రాబోయే286వ జయంతి ఉత్సవాలనుఫిబ్రవరి 15 లోపు నిర్వహించాలనిఆయనజయంతి రోజును ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### మాజీ సర్పంచ్ నెహ్రూ నాయక్ కు మాతృవియోగం

### నెహ్రూ నాయక్ ను పరామర్శించిన పలువురు నాయకులు



కేసముద్రం,ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ మాజీ సర్పంచ్ భూక్య నెహ్రూ నాయక్ తల్లి మృతి చెందగా కురవి మండలం నెరడ గ్రామ కాకులబొడు తండాలో నెహ్రూ నాయక్ తల్లి పార్థివదేహాన్ని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, టిఆర్ఎస్ పార్టీ ఏసముద్రం మండల మాజీ అధ్యక్షులు జాటో హరీష్ నాయక్, ప్రభాకర్ రెడ్డి తదితరులు ఆదివారం సందర్శించి పులమాల వేసి నివాళులు అర్పించి, నెహ్రూ నాయక్ తో పాటు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్య క్రియలలో పాల్గొని పాడే మోశారు.

## గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

### నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ



డోర్నకల్ 02ఫిబ్రవరి: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతిచెందిన హెడ్ కానిస్టేబుల్ సోమేశ్వర్ రావు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పోలీస్ స్టేషన్ లో రైటర్ గా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సోమేశ్వరరావు తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామంలో ఈరోజు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్, మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు కానిస్టేబుల్ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు

## అర్హులందరికీ రైతు రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ నాయకుల వినతి

ఇనుగుర్తి, ఫిబ్రవరి 02, మేజర్ న్యూస్ (సూర్య): ప్రజా పాలన ప్రభుత్వం అర్హులందరికీ రైతు రుణమాఫీ చేస్తానని చెప్పి ఇనుగుర్తిలో 1835 మంది రుణ గ్రహీతలు ఉండగా అందులో 690 మందికి మాత్రమే రుణమాఫీ అవ్వగా మిగతా 1145 మంది రుణ గ్రహీతల పట్ల నిర్లక్ష్యం చూపించడంతో ఆదివారం మండల బీఆర్ఎస్ నాయకులు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ సంతోష్ మరియు సీనియర్ మేనేజర్ వేణుగోపాల్ కు వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కేవలం ఇనుగుర్తిలోనే ఎక్కువ మంది రుణమాఫీ కానీ రైతులు ఉన్నారని ఇది బ్యాంకు టెక్నికల్ సమస్యనా మరి ప్రభుత్వ నిర్లక్ష్యమా అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.రుణమాఫీకి అర్హత ఉండి ఏమాత్రం కూడా రుణమాఫీ కాకపోయినందుకు రైతులు తీవ్రమనస్థాపానికి గురవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటువంటి పరిస్థితిని అర్థం చేసుకొని త్వరితగతిన రైతులకు రుణమాఫీ చేసే విధంగా బ్యాంక్ అధికారులు రైతులకు సహకరించాలని అన్నారు.రైతులందరికి ఋణమాఫీ అయ్యేంత వరకూ బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన అండగా ఉంటుందని అన్నారు.చివరికి రాష్ట్ర వ్యవసాయ శాఖకు సంబంధించిన కార్పొరేషన్ వారి దృష్టికి కూడా తీసుకెళ్లి రైతులరుణమాఫీ అయ్యేవరకూ పోరాటం చేస్తామని తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఇనుగుర్తి



ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్ కుంబుర్కు రమేష్,పిఎసిఎస్ ఛైర్మెన్ దీకొండ వెంకన్న ఇనుగుర్తి బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమళ్ళ చంద్రయ్య,ప్రధాన కార్యదర్శి గండు నాగన్న,మాజీ సర్పంచులు దార్ల రామ్మూర్తి,జాటోత్ హరిచంద్,మాజీ ఉపసర్పంచ్ గుండ్రపెల్లి దేవేందర్,మాజీ ఎంపీటీసీలు పింగిలి శ్రీను,మాలోత్ మంగ్యా నాయక్,కురెల్లి నాగరాజు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం వినియోగించుకున్న ప్రజలు



### వైద్య శిబిరాన్ని సందర్శించిన మామునూరు సిఐ రమేష్

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి3 మేజర్ న్యూస్(సూర్య) ఖిల వరంగల్ మండలం నక్కలపల్లి గ్రామంలో ఆదివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని నక్కలపల్లి, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు,ఇటుక బట్టీల లో పనిచేసే కార్మికులు సద్వినియోగం చేసుకున్నారు.ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ నాగార్జున రెడ్డి సూచనలతో కార్యదర్శి డాక్టర్ అజిత్ మహమ్మద్ పర్యవేక్షణలో వివిధ విభాగాల ప్రత్యేక వైద్యులు చిన్నపిల్లల నుండి పెద్దల వరకు శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరిని పరీక్షించినారు.ఉచితంగా బిపి,చక్కెర వ్యాధి,రక్త పరీక్షలు నిర్వహించారు. అవసరమన్న వారికి ఈసీజీ తీశారు.అనంతరం ఉచితంగా ఔషధాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మామనూరు సిఐ రమేష్ హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించిన వైద్యుల బృందాన్ని,ఆస్పత్రి సిబ్బందిని గ్రామ ప్రజలు, పలువురు అభినందించారు.శిబిరం ముగిసిన అనంతరం ఐఎంఏ కార్యదర్శి అజిత్ మహమ్మద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో 150 కి పైగా ప్రజలు వైద్య సేవలు అందుకున్నారని ఆయన తెలిపారు.ఈ వైద్య శిబిరంలో ఈ ఎన్ టీ వైద్యులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్,కంటి వైద్యులు డాక్టర్ విజయ్ కుమార్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రేవంత్,డాక్టర్ జటాదర్,ఎముకల వైద్యులు శిరీష్,స్త్రీ వైద్య నిపుణులు మంతెన శిరీష, మానస శ్యామల,ఉచిత వైద్య శిబిరం ఆర్గనైజర్ వెల్ది రాజేందర్,ఉసిల్ల కుమార్,పసుల రాంమూర్తి,గ్రామ పెద్దలు ఉసిల్ల మల్లయ్య మన్నే బాబురావు, సాదు రాజశేఖర్ బన్న కృష్ణ,ఉసిల్ల శివ కుమార్ ప్రజలు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలు సామాజిక సేవ కార్యక్రమాలకు దోహదపడాలి



### -కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

తొర్రూరుఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ ( సూర్య)జన్మదిన వేడుకలు సామాజిక సేవా కార్యక్రమాలకు దోహదపడాలని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు..ఆదివారం కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పెద్దగాని కళావతి సోమయ్య జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి కేక్ కట్ చేసి శాలువలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ జన్మదిన వేడుకలు సామాజిక సేవా కార్యక్రమాలకు, శ్రీకారం చుట్టాలని, పేద ప్రజలకు, అనాధలకు అభాగ్యులకు, చేయూతనందించుటకు, ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ప్రజల కోసం సేవలందించే నాయకులకు గుర్తింపు తానంతట అదే లభిస్తుందని,ప్రజల్లో ఉండే కాంగ్రెస్ నాయకులకు పార్టీ తగిన గుర్తింపుని ఇస్తుందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కష్టపడ్డ నాయకులకు మంచి స్థానం లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,కొడకండ్ల మండల అధ్యక్షుడు సురేష్ నాయక్,ఎఎంసి డైరెక్టర్ అచ్చిరెడ్డి,తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్ నాయక్,యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగా సురేందర్ రెడ్డి, ధర్మారపు మహేందర్,దొంగరి శంకర్, గంజి ప్రసాద్ రెడ్డి, వెంకన్న యాదవ్,భాస్కర్ రెడ్డి,వెన్నెం సోమిరెడ్డి,కిషన్ యాదవ్,వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## సోషల్ మీడియా వారియర్ కు అండగా నిలిచినా మాజీ ఎమ్మెల్యే



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి2 మేజర్ న్యూస్(సూర్య)వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 18వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ అబ్బుల్ అనారోగ్యం తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అబ్బుల్ ను పరామర్శించారు.రోహిణి ఆసుపత్రి లో చికిత్స అబ్బుల్ ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.వైద్య బృందం తో మాట్లాడి అన్ని రకాల సేవలు అందించాలని వారికి సూచించారు. అనంతరం అబ్బుల్ ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు.ధైర్యంగా ఉండాలని,ఏ కష్టం వచ్చిన అన్ని విధాలుగా అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్,డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కు మాతృ వియోగం.

### -పరామర్శించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు

### గుగులోత్ శ్రీరామ్ నాయక్



కురవి పిబ్రవరి 2,మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ మాజీ సర్పంచ్ భూక్యా నెహ్రూ నాయక్ మాతృమూర్తి భూక్య లక్ష్మి ఆదివారం కురవి మండలంలోని నేరేడ కాకులబోడుతండ (కీమాతండ) లో మరణించారు. విషయం తెలుసుకున్న ఆయన వారి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు కార్యక్రమం లో ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అనిల్ గుప్త గ మాజీ కౌన్సిలర్ వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీధ్ బాదె నాగన్న గుగులోతు రఘు నాయక్ మాజీ సర్పంచ్ బోడ శ్రీను నాయక్.గుగూలోతు కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘన నివాళులు.



కురవి పిబ్రవరి 2,మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ మాజీ సర్పంచ్ భూక్యా నెహ్రూ నాయక్ మాతృమూర్తి భూక్య లక్ష్మి గారు కురవి మండలంలోని నేరేడ కాకులబోడుతండ (కీమాతండ) లో ఆదివారం మరణించారు. విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి,బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, నేరడ మాజీ సర్పంచ్ గుండోజు శ్రీనివాస్ లు వారి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం చెప్పారు. కార్యక్రమం లో కాకులబోడు తండా మాజీ సర్పంచ్ గుగులోతు కిషన్,నేరడ గ్రామ మల్లెపాక మధు,భద్రు,కొ ర్ని కృష్ణ రెడ్డి,భిక్షపతి,లింగన్న, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక మహాధర్నా ను విజయవంతం చేయండి






### వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి2 మేజర్ న్యూస్(సూర్య)కార్మికుల సమస్యల పరిష్కారం కోసం భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న ఆధ్వర్యంలో నేడు (ఫిబ్రవరి 3) హైదరాబాదులో లేబర్ ఆఫీస్ ముందు కార్మికుల సమస్యలపై జరిగే మహాదర్నా కు వరంగల్ జిల్లా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని బిఎన్ఆర్ కెఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్ పిలుపునిచ్చారు.మహాధర్నా కు సంబంధించిన వాల్ పోస్టర్ ను కార్మికుల తో కలిసి అవిష్కారించారు.ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు ఏండ్ల తరబడి పరిష్కారం చూపడం లేదని అన్నారు.రాష్ట్రం లో ఉన్న కార్మిక సంఘాలు కార్మిక సంక్షేమ కోసం చేస్తున్న పోరాటానికి ఎ ఒక్క అధికారి స్పందించడం లేదని అన్నారు.దీనికి గల ప్రధాన కారణం అధికారం చేపడుతున్న ప్రభుత్వాలు, అవినీతి అధికారులు అని తెలిపారు.సమస్యలను ఎన్నిసార్లు విన్నవించుకున్న న్యాయం చేస్తాలేరని విమర్శించారు.అందుకే కామల్ల ఐలన్న ఆధ్వర్యంలో సమస్యలు కోసం మహొత్తరమైన పోరాటం సాగిస్తున్నారని అన్నారు.అందులో భాగంగా లేబర్ ఇన్సూరెన్స్ ను ప్రైవేటు కంపెనీలకు అప్ప జెప్పడం మానుకోవాలని, బ్రోకర్లకు అడ్డగా మారుస్తూ నిజమైన కార్మికులకు అన్యాయం చేసే వారిపైన కటిన మైన చర్యలు తీసుకోవాలి.పెండింగ్ లో ఉన్న ఇన్సూరెన్స్ సొమ్ము ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కార్మిక శాఖకు వెల్ఫేర్ బోర్డ్ లేదని అన్నారు.వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి దొంగ లేబర్ కార్డులను రద్దు చేయాలని కోరారు. 50 సంవత్సరాలు దాటిన కార్మికులకు 5 వెయ్యిల పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా కార్మిక సమస్యల పరిష్కారానికై ఏకం కావాలన్నారు.ఐలన్న ఆధ్వర్యంలో పెద్ద నేడు ఎత్తున చేపడుతున్న మహా దర్నాకు జిల్లాలోని,ప్రతి మండలంలోని కార్మికులు పాల్గొని తమ వంతు పాత్ర పోషించాలని రాజేందర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంగినేని కృష్ణ,ఎంబడి నరసింహ స్వామి,ఎండి గౌస్,శివ కుమార్, పాపయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

# భర్త ఇంటి ముందు భార్య ధర్నా

కురవి పిబ్రవరి 2,మేజర్ న్యూస్ (సూర్య ):తనకు విడాకులు కావాలని భర్త ఇంటి ముందు భార్య భైటాయించిన సంఘటన ఆదివారం మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు గ్రామం లో చోటు చేసుకుంది. బాధితురాలు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాజోలు గ్రామానికి చెందిన గునిగంటి సురేందర్ (35),నాలం మానస(20)లు మూడేళ్ళ క్రితం ప్రేమించుకోవడం తో ఒకే సామజిక వర్గానికి చెందిన వారు కావడం తో పెద్దలు వీరి వివాహానికి అంగీకరించారు . సురేందర్ ఆశించినంత వరకట్నం నగదు, భూమి బంగారం ను అత్త మామలు ముట్టచెప్పారని తెలిపారు. పెళ్లైన తొలి నాళ్లలో సంసారం సజావుగా సాగిన తర్వాత భర్త సురేందర్ భార్య మానసను వేధించసాగాడు. దీనితో వేధింపులను తట్టుకోలేక సంవత్సరం క్రితం మానస తల్లిగారింటికి చేరింది. దీనితో సురేందర్ ఖమ్మం కు మకాం మార్చాడు. పలుమార్లు కేసులు



పెట్టి కోర్టు నుండి నోటీసులు పంపించిన స్పందించక పోవడం తో మానస ఇంటి ముందు ధర్నాకు దిగింది.

# నేడు శివునిపల్లి,ఇప్పగూడెం గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి2,మేజర్ న్యూస్(సూర్య): నేటి సోమవారం రైల్వే లైన్ పైనుండి వెళ్తున్న పురాతన హెచ్ టి 33 కెవి విద్యుత్ లైన్ ను తొలగించి రైలు పట్టాలకింది నుండి అండర్ గ్రౌండ్ కేబుల్ ఏర్పాటు చేసే పనులు జరుగుతాయని విద్యుత్ శాఖడిఈఈ వై.రాంబాబు, ఏఈ శివకుమార్ ఆదివారం తెలిపారు.ఈ కారణంగా టిజిఎన్పిడిసిఎల్ పరిధిలోని 33/11కేవి శివునిపల్లి అలాగే 33/11కేవి ఇప్పగూడెం రెండు సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు వ్యవసాయ బోరుబావులకు,త్రీ ఫేస్ సరఫరా వాడుతున్న వాణిజ్య వినియోగ దారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. గృహ వినియో గదారులకు సింగిల్ ఫేస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండదని తెలిపారు.రైతులు,వాణిజ్య వినియోగదారులుసహకరించాలని డిఈఈ కోరారు.

# మహిళ అదృశ్యం

గీసుగొండ ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ (సూర్య) ఆసుపత్రికి వెళ్లి వస్తా అని ఇంట్లో చెప్పి అదృశ్యం అయిన మహిళ సంఘటన వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మనుగొండ గ్రామంలో చోటు చేసుకుంది.సీఐ మహేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.గత కొన్ని నెలల క్రితం నాగరాజు అక్షరల వివాహం జరిగింది.తరుచూ గొడవలు జరుగుతుండగా పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడి నచ్చజెప్పి అక్షరను భర్త నాగరాజు ఊరు మనుగొండ కి పంపారు.గత నెల 27 ఆసుపత్రికి వెళ్తున్నాను అని చెప్పి వెళ్లి ఇప్పటివరకు రాలేదని అక్షర తండ్రి భాస్కర్ ఫిర్యాదులో పేర్కొన్నారు అని తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.